
www.suryaa.com
సూర్య
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
బుధవారం 29 మే 2024
పేజీలు : 8

## నేటి నుండి లక్ష్మీ నరసింహ స్వామి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 28) : మండల కేంద్ర సమీపంలోని కొండలపై స్వయంభూ వెలసిన శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయ నిర్మాణం తలకొండపల్లి జడ్పిటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్, మాజీ మీషన్ భగీరథ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు సహకారంతో నిర్మించి సంవత్సరం కావస్తున్న శుభ సందర్భంగా ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుండి ఈ నెల 30వ తారీకు వరకు కొనసాగుతాయని తలకొండపల్లి జడ్పిటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్ తెలిపారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ ద్వీపాలతో, పచ్చి తోరణాలతో సర్వాంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ ఈ నెల29వ తారీకు నుండి 30వ తారీకు వరకు నిర్వహించే స్వామి వారి ప్రథమ వార్షిక ఉత్సవాలకు గ్రామ ప్రజలు, భక్తులు, వివిధ గ్రామాల వారు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రధం చేయాలని ఆలయ నిర్మాణ ధాత, ట్రస్టు చైర్మెన్ ఉప్పల మంజుల వెంకటేష్ దంపతులు కోరారు.

# ఎన్నికల కౌంటింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ▶▶ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి ▶▶ కలెక్టర్ గౌతం, అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 28): రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ , రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంగళవారం నాడువీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.. జూన్ 4న నిర్వహించు పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని, కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఉండేలా చూసుకోవాలని, గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా కౌంటింగ్ హాల్ లో నిర్దేశిత రౌండ్ల వారీగా కౌంటింగ్ ను కట్టుదిట్టంగా పూర్తి చేయాలని, ప్రతి రౌండ్ ముగిసిన తర్వాత సంబంధిత టేబుల్ ల కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు.జూన్ 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కౌంటింగ్







ప్రారంభమవుతుందని, అనంతరం ఈవీఎం యంత్రాల ఓట్ల లెక్కింపు ప్రారంభించాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ సకాలంలో కౌంటింగ్ ప్రక్రియ ముగిసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, అదే విధంగా కౌంటింగ్ కేంద్రం వద్ద హై స్పీడ్ తో కూడిన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకొని వెళ్లడానికి వీల్లేదని స్పష్టం చేశారు.ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద ఫలితాలు ప్రకటించేందుకు ప్రత్యేకంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లో నదుపాయాలను పరిశీలించి, కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నట్లు ధృవీకరణ పత్రం సమర్పించాలని, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులకు, రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం ఈవీఎం యంత్రాలను గోడౌన్ కు తరలించేందుకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ హరిప్రియ, సంబంధిత ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జల్‌పల్లి ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్ శశాంక్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 28):జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో గల ముంపు ప్రాంతాన్ని మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ పరిశీలించారు.గత కొన్నేళ్లుగా బురాన్ ఖాన్ చెరువు ఎఫ్ టీఎల్ పరిధి నబీల్ కాలనీలో నిర్మించిన ఇండ్లు నీట మునుగుతూ,అక్కడి ప్రజలు గురవుతున్న ఇబ్బందులను గ్రహించి రాబోయే వర్షాకాలంలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు విషయమై అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,మండల రెవెన్యూ అధికారులు,నీటిపారుదల శాఖ,మున్సిపల్ అధికారులతో కలిసి బురాన్ ఖాన్ చెరువు సమీపంలో ఉన్న నబీల్ కాలనీలో పర్యటించారు.వర్షాకాలంలో చెరువు సమీపంలో ఉన్న ఇళ్లలోకి నీరు రావడానికి గల కారణాల విషయమై కిందిస్థాయి అధికారులు, స్థానికులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.బురాన్ ఖాన్ చెరువుకు అవుట్ లెట్ లేక, చెరువులోకి డ్రైనేజీ నీటిని వదులుతుండటంతో ఈ సమస్య తలెత్తుతుందన్నారు. వర్షపు నీరు వెళ్లే మార్గాలు చేయడంతోపాటు చెరువు తూమ్ నుంచి నీటిని బయటకు వదిలితే తగిన ఫలితం ఉంటుందని వివరించారు.రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని,చెరువు సమీపంలో ఉన్న నిర్మాణాలకు,ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వీలైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బాలాపూర్ తాసిల్దార్ మాధవి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి,జలమండలి అధికారులు ఎస్ఈ హైదర్ ఖాన్,బన్సీలాల్,దుదియా నాయక్, గంగరాజు,జనార్ధన్, విద్యుత్ అధికారులు డిఈ రాజు రెడ్డి,ఏడి ఎన్ రెడ్డి,ఏఈ సత్యనారాయణ,మున్సిపల్ జలమండలి అధికారులు గోవింద్ గౌడ్,సాజిద్ అలీ, మున్సిపల్ మేనేజర్ సుదర్శన్, డిఈ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్‌లో ఏ చిన్న పొరపాటు జరుగకుండా జాగ్రత్తగా పనిచేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మే28):ఎన్నికల కౌంటింగ్ నిర్వహణలో ఏ చిన్న పొరపాటు జరుగకుండా కౌంటింగ్ సూపర్‌వైజర్లు,కౌంటింగ్ అసిస్టెంట్ సూపర్వైజర్లు కౌంటింగ్ కేంద్రంలో జాగ్రత్తగా పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన ఐ .డి ఓ .సి సమావేశం హాల్ నందు ఏర్పాటు చేసిన కౌంటింగ్ సూపర్‌వైజర్లు,కౌంటింగ్ అసిస్టెంట్ సూపర్‌వైజర్లులు కౌంటింగ్ రోజున చేపట్టే విధివిధానాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఆయన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కౌంటింగ్ ప్రక్రియలో ఎన్నికల నిబంధనల ప్రకారం వ్యవహరించాలని, ఏ చిన్న పొరపాటు జరగకుండా మైక్రో అబ్జార్వర్‌లు,కౌంటింగ్ సూపర్వైజర్‌లు విధులు నిర్వహించాలని సూచించారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో కౌంటింగ్ ప్రక్రియ టీం వారిగా చేయాల్సి ఉంటుందని , ఆర్.ఓ ల దగ్గర ఆర్డర్ కాపీ ,ఐ.డి కార్డు తీసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ రోజున ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలట్ లెక్కింపు స్టార్ట్ చేయాలని, తదుపరి 08:30 ని.ల కు ఈ.వి.ఎం కౌంటింగ్ ప్రారంభం చేయాలని తెలిపారు. ప్రతి రౌండ్ కు రిజల్ట్ షీట్ లో రాసి రిజల్ట్ ఇవ్వాలని అన్నారు. కౌంటింగ్ సూపర్వైజర్లు కంట్రోల్ యూనిట్ ఆయా పోలింగ్ స్టేషన్ లకు సంబంధించినదా కాదా అని చెక్ చేసుకోవాలన్నారు.ప్రతి టేబుల్ కు ముగ్గురు సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్ల సమక్షం లో కంట్రోల్ యూనిట్ స్విచ్ ఆన్ చేసి,

కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి నందు నమోదైన ఓట్లు సరిచూసుకోవాలని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ లో ఎలాంటి అవంతరాలకు చోటు లేకుండా విధులను సమన్వయంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , ఆర్ డి ఓ వాసు చంద్ర, శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్స్ రాం రెడ్డి , వీర కాంతం ,సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రీ మాన్సున్ కార్యక్రమంలో భాగంగా జవాన్లతో సమావేశమైన నార్సింగి కమిషనర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 28) : రానున్న వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్ టి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం కమిషనర్ ప్రీ మాన్సున్ కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని జవాన్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో మ్యానుహోల్స్‌లో మట్టి లేకుండా చూసుకోవాలని, రోడ్ల పక్కన ఎలాంటి మట్టికుప్పలు చెత్త కుప్పలు, చెట్లు, చెదారాలు ఉండకుండా చూసుకోవాలన్నారు. ఫుట్పాట్లపైన ఎలాంటి వాటర్ డ్రైనేజీ పక్కన చెట్ల చెదారాలు ఉండకుండా చూసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు. అందరూ ఫీల్డ్‌లో ఉండి పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జవాన్లు మహిపాల్, అహ్మద్, వంశీ, జనార్దన్‌రెడ్డి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తుల్జా భవానీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఐదవ వార్షికోత్సవ వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 28) : అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ డి ప్యూటీ మేయర్ పూల పల్లిరాజేందర్‌రెడ్డి, శ్రీ తుల్జా భవాని రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ సభ్యులు కటారే రాంనరేష్‌లు అన్నారు. మంగళవారం ఆలయం ఐదవ వార్షికోత్సవాన్ని వేద పండితుల మంతోచ్ఛరణలు, హోమం కార్యక్రమాల మధ్య నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జై శ్రీరామ్ అంటూ రామ భజనలు, హనుమాన్ చాలీసాతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో డప్పు నవీన్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాలనీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 28): : తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సత్కరించి సన్మానించారు. పార్టీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## హైకోర్టులో అడిషనల్ ఏజీ పోస్టును మాదిగలకు కేటాయించాలి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా హైకోర్టులోని అడిషనల్ అడ్వకేట్ జనరల్ పోస్టును మాదిగలకు కేటాయించాలని మాదిగ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిమ్మన నవీన్ రాజు మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్, దేశోద్ధారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇతర నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మాదిగలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకొస్తే మాదిగలకు ఉన్నత పదవులు వస్తాయని ఆశించి తమ అంతా ఓట్లు వేశామని చెప్పారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా ఉన్న వినోద్ కుమార్ మాదిగల కోరిక మేరకు హైకోర్టులోని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టును కేటాయించిన విషయం గుర్తించాలని తెలిపారు. ఇదే మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం సైతం హైకోర్టులోని అడిషనల్ అడ్వకేట్ జనరల్ మరియు ఇతర ఉన్నత పదవులు మాదిగలకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## దీనబంధు కాలనీలో ఛాయ్ ఫర్ సఫాయి ప్రోగ్రాం



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రజలు చెత్త ఎక్కడ పడితే అక్కడ వేస్తున్నారని కూకట్ పల్లి మున్సిపల్ అధికారులు ఒక వినూత్న ఆలోచనకు తెరలేపారు. కూకట్ పల్లి జోన్ పరిధిలో ఛాయ్ ఫర్ సఫాయి ప్రోగ్రాం ను నిర్వహించి ప్రజలకు అవగాహనను కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పి.ఓ ఇంద్రసేన ఆధ్వర్యంలో కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని దీనబందు కాలనిలోని నీళ్ల వంతెన మీద కాలనీ వాసులు అటు నుంచి వెళ్లే ప్రయాణికులు ఎక్కువగా చెత్త వేస్తున్నారని ఆ ప్రదేశాన్ని అందంగా అలంకరించి ఇక్కడ చెత్త వేయకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దీనబందు కాలనీ అధ్యక్షుడు మహేందర్ నాయక్, సి.ఓ సుజాత, ఎస్.ఆర్.పి విజయ్ కాంత రెడ్డి, ఎస్.ఎఫ్.ఐ రవీంద్ర నాయక్, ఆర్.పి.ఎస్ ప్రమీల, సంగీత, ఎస్.హెచ్.జి సభ్యులు, స్థానికులు ఆర్.కె పటేల్, కైలాష్ పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన చేస్ క్రీడాకారుల వేదికగా ఏకాగ్ర చేస్ అకాడమి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఏకాగ్ర చేస్ అకాడమీలో చేరిన కొద్ది వారాలకే టోర్నమెంట్స్ లో మెడల్స్ సాధించి ఛాంపియన్స్ గా నిలవడం ఆనందంగా ఉందని, ఇప్పటికే అకాడమీ చిన్నారులు వరల్డ్ టాపర్స్ గా ఉన్నారని. రానున్న రోజుల్లో ఇండియా తరపున ఖచ్చితంగా చెస్ క్రీడలో తమ ప్రతిభతో మెడల్స్ సాధించి దేశానికి ఖ్యాతి తీసుకువస్తారన్న నమ్మకం ఉందని ఏకాగ్ర చెస్ అకాడమీ సీఈఓ, కోచ్ సందీప్ నాయుడు, కోచ్ చైతన్య అన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ గాయత్రిహిల్స్ లోని ఏకాగ్ర చెస్ అకాడమీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అకాడమీ చిన్నారులు సాధించిన విజయాలను వెల్లడించారు. నగరంలో ఆదివారం ఐక్యూ అకాడమీ నిర్వహించిన అండర్-15 టోర్నమెంట్లో అండర్-11 క్యాటగిరిలో ఏడేళ్ళ అన్య రంగినేని, అండర్-7 క్యాటగిరిలో అనయశర్మలు రన్నరప్ నిలిచారన్నారు. అంతేకాకుండా అండర్-7లో జాశ్నవ్ శాశ్వత్ జవార్ విన్నర్. అండర్-13లో కోమటి శరత్ రన్నరప్ గా, అండర్-15లో శశ్వంత్ జవార్ మూడవస్థానంలో నిలిచి టోర్నమెంట్ ఛాంపియన్స్ నిలిచారన్నారు. తక్కువ సమయం శిక్షణలోనే వీరు తమలోని సృజనాత్మకతతో ప్రతిభను చాటి విజయాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. అకాడమీలో చాలా మెళకువలు నేర్పారని, మరింత శిక్షణతో దేశానికి ఖ్యాతి తీసుకొచ్చేలా పోటీపడతామని చెస్ క్రీడాకారులు తెలిపారు. కార్యక్రమంలో కోచ్ షీతల్ తదితరులు పాల్గొన్నారు.

## వజీర్ ప్రకాష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గోపాల్ ముదిరాజ్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ బీటిపిసిసి ప్రచార కమిటీ కోకన్వీనర్ మాజీ డిప్యూటి ఫ్లోర్ లీడర్ మాజీ కార్పోరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్ 54వ జన్మదిన వేడుకలు కొత్తపేట్ డివిజన్ లోని ఆయన స్వగ్రుహంలో జరు పుకున్నారు. చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ ఆయనను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనివాస్‌యాదవ్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 28) : మండల పరిదిలోని మాధాయపల్లి గ్రామానికి చెందిన శీలం నరేష్ భార్య సుశీల గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ సోమవారం మృతి చెందడం జరిగింది. సుశీల మృతి విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మృతురాలు సుశీల దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం 3వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హైమావతి రామస్వామి, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బయ్య యాదయ్య, సత్యం గౌడ్, మల్లేష్, భగవాన్, శంకరయ్య, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పట్నం లో ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మే 28): తెలుగు దేశం పార్టీ స్వర్గీయ నందమూరి తారక రామా రావు 101వ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు జక్కు రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్ట పైన ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా ఎన్టీఆర్ 101 వ పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేకు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జక్కా రామ్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు యుగపురుషుడు నందమూరి తారక రామారావు తెలుగుజాతికి ఆదర్శ ప్రియుడని, తెలుగు జాతికి ఆయన తెచ్చిన ఖ్యాతి చిరస్మరణీయమని తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీకి మళ్లీ పూర్వ వైభవం రాబోతుందని, ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కాసు వీరాచారి, ఉప్పర్ గూడ సొసైటీ డైరెక్టర్ బొమ్మ కంటి అశోక్, పేరాల శేఖర్ రావు, రాందాస్ గౌడ్, భూసాని ప్రభాకర్, బిక్షపతి, గరిక వెంకటేష్ గౌడ్, ఇబ్రహీం, సాగ కృష్ణారెడ్డి, కాసోజు నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

## సూత్ర ఫ్యాషన్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన నటి రీతూ చౌదరి



మాదాపూర్ మేజర్ న్యూస్: ఆధునిక.. సంప్రదాయ మేళవింపు కలగలిపిన సూత్ర ఫ్యాషన్ అండ్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ను టాలీవుడ్ నటి రీతూ చౌదరి మాదాపూర్ లోని హెచ్ ఐసిసి నోవాటెల్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం లోని అనేక నగారాల మహిళా వ్యాపారవేత్తలు, డిజైనర్ల లను ఒకే వేదికలో తమ వేలాది రకాల ఉత్పత్తులు ఏర్పాటు చేయడం అభినందనీయం అని నటి రీతూ అన్నారు. అత్యుత్తమ, ప్రస్తుత ఫ్యాషన్ ట్రెండుకు అనుగుణమైన తాజా సేకరణలతో భారతీయ దుస్తులు, డిజైనర్ , వెస్టన్ వేర్ మరియు ఇండియన్ అప్పారెల్, హ్యాండ్లూమ్స్, కాస్ట్యూమ్ డిజైనర్ జ్యువెలరీ జ్యువెలరీ తో పాటు గృహోపకరణాలు, పాదరక్షలు వంటి వేలాది రకాల ఉత్పత్తులు ఒకే వేదిక లో ఏర్పాటు చేశామని, హైదరాబాదుకు వెచ్చని షాపింగ్ కేళిని తీసుకొచ్చిందని సూత్ర నిర్వాహకులు తెలిపారు.

సూర్య



## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని

# సందర్శించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (మే 28)ః రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మధ్యవర్తులను ఆశ్రయించి నష్టపోవద్దని రైతులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని అంగడి చిట్టంపల్లి వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఏప్రిల్ 30వ తేదీన ప్రారంభమైన జొన్నల కొనుగోలుగడువు నేటితో ముగియడంతో జొన్నలు విక్రయించుకోవడానికి కాస్త టైం కావాలని రైతులు ఎమ్మెల్యేను కోరగా జిల్లా కలెక్టర్ తో చరవాణిలో సంభాషించి వారం రోజులు పొడిగించాలని కోరారు ఇందుకు జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి వారం రోజులు గడు పొడిగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ మద్దతు ధరకే రైతులు విక్రయించి లబ్ధి పొందాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్నారు. కలెక్టర్‌తో మాట్లాడి రైతుల సమస్యలు పరిష్కరించినందుకు పలువురు వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, రఘునాథ్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ చెన్నయ్య గౌడ్, మురళి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి అనురాగ్ సెట్ అడ్మిషన్ కౌన్సిలింగ్



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 28): అనురాగ్ సెట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నేటి నుండి నాలుగు రోజుల పాటు కొనసాగుతుందని యూనివర్సిటీ అడ్మిషన్ డైరెక్టర్ మహీపతి శ్రీనివాస్ రావు తెలిపారు. ఘట్కేసర్ మండలం వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ ఉన్నత చదువు చదవడానికి ఆర్థిక పరిస్థితులు సహకరించని పేద మధ్యతరగతి విద్యార్థులకు అనురాగ్ సెట్ ఎంతో దోహదపడుతుందని గుర్తు చేశారు. అనురాగ్ సెట్‌లో 1 నుండి 10 ర్యాంక్లు సాధించిన విద్యార్థులకు 100శాతం ఫీజు రాయితి ఉంటుందని, 11 నుండి 25 ర్యాంక్ వారికి 50 శాతం, 25 నుండి 100 ర్యాంక్ వారికి 25 శాతం ఫీజు రాయితీ ఉంటుందని అయన పేర్కొన్నారు. అనురాగ్ సెట్‌లో ఉత్తీర్ణత సాధించి తద్వారా యూని వర్సిటీలో అడ్మిషన్లు తీసుకోడానికి అర్హత కలిగిన మొదటి 500 మంది విద్యార్థులకు ల్యాప్ టాప్లు అందించనున్నామని అన్నారు. విద్యతో పాటు స్పోర్ట్స్, కల్చరల్, ఆర్ట్స్ లకు యాజమాన్యం సమాన ప్రాధాన్యత కల్పిస్తుందని, స్పోర్ట్స్, కల్చరల్, ఆర్ట్స్ లలో ప్రతిభ కలిగిన విద్యార్థులకు యూనివర్సిటీ యాజమాన్యం ఫీజు రాయితీ కల్పిస్తుందని తెలిపారు. అనురాగ్ సెట్ ద్వారా బీటెక్ అడ్మిషన్ కౌన్సిలింగ్ కు వచ్చే విద్యార్థులు 10తరగతి మెమో, ఇంటర్మీడియట్ షార్ట్ మెమో, ఆధార్ కార్డు, టిసీ, నాలుగు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు తీసుక రావాలని కోరారు. మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ లలో చేరే విద్యార్థులకు 50శాతం రాయితీ ఉంటుందని అన్నారు. ఈ నెల 29న 1వ ర్యాంకు నుండి 200 వరకు ఉదయం 10 గంటలకు కాగా 201 నుండి 500 వరకు ర్యాంక్ కలిగిన వారికి ఉదయం 11:30 గంటలకు ఈ బ్లాక్ ఆడిటోరియం లో కౌన్సిలింగ్ ఉంటుందని, 30తేది న 501వ ర్యాంక్ నుండి 1100 ర్యాంక్ వరకు ఉదయం 10గంటలకు, 1101 నుండి 2000 ర్యాంక్ వరకు ఉదయం 11: 30గంటలకు ఈ బ్లాక్ ఆడిటోరియం, 31వ తేదిన 2001 ర్యాంక్ నుండి 2500 ర్యాంక్ వరకు ఉదం 10 గంటలకు, 2501 నుండి 3000 ర్యాంక్ వరకు ఉయదం 11:30 గంలకు కౌన్సిలింగ్ ఉంటుందని అలాగే జూన్ 1న 3001 నుండి 6000 ర్యాంక్ వరకు ఉదయం 10 గంటలకు, 6001 నుండి 11000 వరకు ఉదయం 11 :30 నిమిషాలకు ఈ బ్లాక్ ఆడిటోరియం లో కౌన్సిలింగ్ ఉంటుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విధ్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఎద్దు మృతి



ధారూర్, మేజర్ న్యూస్ (మే 28)ః విధ్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఎద్దు మృతి చెందింది. మండల పరిధిలోని నాగారం గ్రామంలో గత రెండు రోజుల క్రితం గాలివాన బీభత్సం సృష్టించడం తో విధ్యుత్ స్తంభాలు నెలకొరిగి క్రింద పడిపోయాయి. దీంతో విధ్యుత్ అధికారులు కొన్ని స్తంభాలను బాగు చేయించి చెక్ చేయకుండానే అజాగ్రత్తగా విద్యుత్ వదలడంతో ఓ స్తంభం నుండి మరో స్తంభానికి వెళ్లే లైన్ తీగలు కింద పడి ఉండడంతో గ్రామానికి చెందిన రైతు బాసుపల్లి నర్సిములు తండ్రి బందెయ్య తన ఎడ్లను పొలం వద్ద మేపుతుండగా ఒక ఎద్దు బీడు భూమిలో మేస్తూ ఉండగా దాని కాళ్లకు విద్యుత్ తీగలు చుట్టుకొని విద్యుత్ షాక్‌తో ప్రమాదానికి గురై మృతి చెందింది.మరో ఎద్దు దానిని చూసి అక్కడి నుండి పారిపోయిందని ఆ రైతు,స్థానికులు తెలిపారు.ఎద్దు విలువ సుమారు 80వేలు ఉంటుందని రైతు తెలిపారు. కాడెద్దులతోనే బ్రతుకుతెరువు కావడంతో రైతు ఎద్దు వద్ద కూర్చొని రోదించాడు.ప్రభుత్వం తన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలన్నాడు.

## రైతులు కొనే విత్తనాలకు బిల్లులు తీసుకోవాలి

### ● డీలర్‌లపై అనుమానం వస్తే పిర్యాదు చేయాలి
### ● డిప్యూటీ వ్యవసాయ అధికారిణి వందన



రైతులకు అవగాహన కల్పిస్తున్న డిప్యూటి ఏవో వందన

కీసర,మేజర్ న్యూస్ (మే,28) :రైతులు లైసెన్సు కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని కీసర మండల డిప్యూటీ వ్యవసాయ అధికారిణి వందన అన్నారు. మంగళవారం కీసర మండలంలోని యాద్గారిపల్లి, కీసర దాయర గ్రామ రైతులకు ఆమె అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వందన మాట్లాడుతూ...... రైతులు కొనే విత్తనాలకు సంబంధించి డీలర్ల వద్ద తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని తెలిపారు. ఈ బిల్లులను పంట కాలం అయిపోయే వరకు భద్రపరుచుకోవాలని అన్నారు. తీసుకున్న రసీదు మీద విత్తన కంపెనీ పేరు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్, రేటు తప్పనిసరిగా ఉండాలన్నారు. తేదీ ముగిసిన కాలం, తేదీని సరిచూసుకోవాలన్నారు. గ్రామాల్లో తక్కువ ధరకు, ఎక్కువ ధరకు విత్తనాలు అమ్మే వారిపై అనుమానం వస్తే వెంటనే వ్యవసాయ అధికారికి లేదా పోలీసులకు పిర్యాదు తెలియజేయాలని సూచించారు. పక్క జిల్లా నుండి, పక్క రాష్ట్రాల నుండి తీసుకొచ్చి ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించిన అధికారులు



దోమ, మేజర్‌న్యూస్ (మే 28)ః దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో దోమ మండల ప్రత్యేక అధికారి హనుమంతరావు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేష్ బాబు జిల్లా పరిషత్ పాఠశాల మరియు ప్రైమరీ పాఠశాల యొక్క అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుచున్న పనులు మరియు విద్యార్థి విద్యార్థనులుకు డ్రెస్ కోడ్ సందర్భంగా కుట్టు శిక్షణా కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపిటిసి ఆర్ నరసింహులు, గ్రామ కార్యదర్శి ఎం రవీందర్, రెడ్డి, మహమ్మద్ ఖాన్, సీసీ – సీఆర్ పీ రఘు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడి యువ రైతు మృతి



మృతుడు సంజీవరెడ్డి (ఫైల్ ఫోటో)



ట్రాక్టర్ కింద సంజీవరెడ్డి మృతదేహం.

నవాబుపేట్,మేజర్‌న్యూస్ (మే 28):ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడటంతో ఓ యువ రైతు మృతి చెందిన సంఘటన మంగళవారం నవాబుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గ్రామస్థులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాందడ సంజీవ రెడ్డి (40) తన పొలంలో మంగళవారం సాయంత్రం ట్రాక్టర్‌తో పొలం దున్నుతుండగా అదుపుతప్పి బోల్తా పడింది.ట్రాక్టర్ నడుపుతున్న సంజీవరెడ్డి ట్రాక్టర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతునికి భార్య,ఇద్దరు కుతూళ్లు ఉన్నారు.యువరైతు ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మృతుడి భార్య పిల్లలను చూసి గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.ఈ మేరకు నవాబుపేట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

## నేడు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### ● వికారాబాద్ ఎక్సైజ్ సీఐ రాఘవీణ




వికారాబాద్, మేజర్‌న్యూస్ (మే28)ః నేడు జిల్లా కేంద్రంలోని డిపిఈఓ కార్యాలయం ఆవరణలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు వికారా బాద్ ఎక్సైజ్ సీఐ రాఘవీణ తెలిపారు.ఈ రక్తదాన కార్యక్రమం జిల్లా కేంద్రంలోని వికారాబాద్ మునిసిపల్ కార్యాలయ ఆవరణలోని డిఈపిఓ కార్యలయం వద్ద నిర్వహించడం జరుగుతుందన్నారు.కావున యువత పెద్ద రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని తెలిపారు.ఆసక్తి గలవారు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## ఘట్కేసర్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 28): ఘట్కేసర్‌లో మంగళవారం ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను ఉమ్మడి మండల టీటీడీపీ అధ్యక్షుడు వేముల సంజీవ గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి, యంనం పేట్ చౌరస్తా, మరిపల్లిగూడలో వేముల సంజీవ గౌడ్ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సామల జగన్మోహన్ రెడ్డి, పాటి సురేందరరెడ్డి, టి. మహేష్, ఉడుతల మధుబాబు, జి. చంద్రయ్య, బొట్టు సూరి, కొత్త బిక్షపతి గుప్తా, బి. మహేశ్ గౌడ్, మద్ది రాము గౌడ్, పొలాగోని సుభాష్ గౌడ్,మేకల యాదయ్య, సోమని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

నా క్లయింట్ టి. రాజేందర్ రెడ్డి, తండ్రి రంగారెడ్డి, వయస్సు: 45 సం॥రాలు, ఇం.నం. 2-42, గ్రా॥ ఆరుట్ల, మం॥ మంచాల, జి॥ రంగారెడ్డి, గారి యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్, పసుమాముల రెవిన్యూ, సర్వే నెం. 386/6, ప్లాటు నెం. 6, విస్తీర్ణం: 200 గజాలు యొక్క లింకు డాక్యుమెంట్ నెం. 1032/2012, నా క్లయింట్ పని నిమిత్తం ఆరుట్ల గ్రామం నుండి హైదరాబాద్‌కు వెళుతుండగా మార్గమద్యంలో ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది పేర్కొన్న నెం. 9014905317 నెంబర్‌కు ఫోన్ చేయగలరని మనవి.

**యం. వెంకటేష్,** అడ్వకేట్,

# ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ ఇష్టానుసారంగా చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం

- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.శివకుమార్
- ఇంటర్ ప్రశ్నపత్రాల వాల్యూయేషన్ తప్పుల పై విచారణ జరిపించాలి
- తప్పుడు వాల్యుయేషన్ వల్ల నష్టపోయిన విద్యార్థులకు ఇంటర్ బోర్డ్ న్యాయం చేయాలి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మే 28) : ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారుల నిర్లక్ష్యం, ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ చేసిన వారు అలసత్వం వహించి తప్పులుగా ప్రశ్నాపత్రాలు దిద్దడం వల్ల వేలాది మంది విద్యార్థులకు నష్టం వాటిల్లిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.శివకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరిట్ స్టూడెంట్ విద్యార్థికి మొదటి సంవత్సరంలో వచ్చిన మార్కులు రెండో సంవత్సరంలో వచ్చిన మార్కులు చూస్తే చాలా విచిత్రంగా ఉందని, విద్యార్థులు తమకు ఏ సబ్జెక్ట్ లో ఎన్ని మార్కులు వస్తాయో ముందే పరీక్ష రాశాక ఊహించుకుంటారని అన్నారు. ఫలితాల అనంతరం విద్యార్థులు మార్కులు చూసి షాక్ కి గురయ్యారని, రివాల్యుయేషన్, రీకౌంటింగ్ తో పేపర్లు తెప్పించుకుని చూస్తే పేపర్ వాల్యువేషన్ చేసిన వారి తప్పులు బయటపడ్డాయన్నారు. పేపర్ వాల్యుయేషన్ లో ఇష్టానుసారంగా పేపర్లు దిద్దారని, వచ్చిన మార్కులు ఒకటైతే ఆన్లైన్లో ఇంకో రకంగా మార్కులు వేశారన్నారు. ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ ఇష్టానుసారంగా చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొవాలని ,పేపర్ వాల్యుయేషన్ ను ప్రైవేట్ కళాశాల, ప్రభుత్వ కళాశాల లెక్చరర్లు చేస్తారని తెలిపారు. సప్లమెంటు పరీక్షల తేదీని పొడిగించి రీకౌంటింగ్, రివాల్యుయేషన్ మాత్రం పొడిగించలేదని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే పేద విద్యార్థులు రీకౌంటింగ్, రివాల్యుయేషన్ ఫీజులు కట్టే పరిస్థితి లేదన్నారు. తప్పుడు వాల్యుయేషన్ వల్ల నష్టపోయిన విద్యార్థులందరికీ వెంటనే ఇంటర్ బోర్డు న్యాయం చేయాలని, లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ బోర్డు ముట్టడిస్తామని శివకుమార్ హెచ్చరించారు.

# నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టాలి

– మాడ్గుల మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్





మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 28): వానాకాలం పంటల సాగు ఆరంభమవుతున్న ప్రస్తుత తరుణంలో నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండ రాష్ట్ర ప్రభుత్వం పకడ్భందీ చర్యలు చేపట్టాలని మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్ కోరారు. గడిచిన పదేండ్లలో కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి నకిలీ విత్తనాలు విక్రయించే వ్యాపారులు, డీలర్లపై పిడి యాక్టు నమోదుచేసి జైలుకు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం జర్పులతాండ, పల్గుతాండలలో మంగళవారం మండల వ్యవసాయశాఖ అధికారి గౌతమ్‌ల సూచనల మేరకు ఏఇఓ రాజేష్‌నాయక్ ఆధ్వర్యంలో విత్తనాల కొనుగోలులో రైతుల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ హాజరై మాట్లాడుతూ నకిలీ విత్తనాలను అరికట్టి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అనంతరం ఏఇఓ రాజేష్‌నాయక్ మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో లూజుగా ఉన్న సంచుల్లోని విత్తనాలు కొనవద్దని తెలిపారు. వ్యవసాయశాఖచే అనుమతి పొందిన ఆధీకృత డీలర్ల వద్దనే ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసి విధిగా రశీదులు పొందాలని సూచించారు. అంతేగాకుండ కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రశీదును పంటకాలం పూర్తయ్యేవరకు భద్రపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు జర్పుల విజయ్‌కుమార్‌నాయక్, నాయకులు జర్పుల రవినాయక్, దేవుడు, జర్పులతాండ, పల్గుతాండ రైతులు , వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని గిరికొత్తపల్లి, అవురుపల్లి, జయరాంతాండ, కాట్రగానితాండలలో ఏఇఓలు జ్యోత్స్న, గోవర్ధన్, శ్వేతల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

# చేవెళ్ల పార్లమెంట్‌లో విజయం కొండాదే



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 28):చేవెళ్ల ఎంపీ ఈసారి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి దే అని మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి అందేలా శ్రీరాములు యాదవ్ అన్నారు. సోమవారం అందెల శ్రీరాములు యాదవ్ ఇచ్చిన ఆత్మీయ విందు కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు సహా ప్రజా ప్రతినిధులు బిజెపి బిజెవైఎం సహాబ్ మోర్చాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ... వచ్చే ఫలితాలలో కెవిఆర్ కు భారీ మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కొరకు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు మరొకసారి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అందేలా శ్రీరాములు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ అధ్యక్షుడు పెంద్యాల నరసింహ, బడంగ్పేట్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గడ్డం లక్ష్మారెడ్డి, గూడెపు ఇంద్రసేన, మాధురి వీర కర్ణ రెడ్డి, కరుణానిధి, జిల్లల అరుణ ప్రభాకర్ రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల కొనుగోలులో రైతులంతా జాగ్రత్తలు పాటించాలి

– రంగారెడ్డి జిల్లా వ్యవసాయాధికారిణి గీతారెడ్డి



నందిగామ, మేజర్‌న్యూస్ (మే 28): వానాకాలం పంటల సాగు ఆరంభమవుతున్న నేటి తరుణంలో రైతులంతా విత్తనాల ఎంపిక, కొనుగోలులో తగిన జాగ్రత్తలు పాటించాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయాధికారిణి గీతారెడ్డి సూచించారు. వ్యవసాయశాఖచే అనుమతి పొందిన ఆధీకృత డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి విధిగా రశీదులు పొందాలని ఆమె కోరారు. మండల వ్యవసాయాధికారి గోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం నందిగామ మండలం చేగూర్‌లో రైతులకు విత్తనాల కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయాధికారిణి గీతారెడ్డి హాజరై మాట్లాడుతూ విత్తనాలను లూజుగా ఉన్న సంచులలో కొనుగోలు చేయరాదని తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి విధిగా రసీదు తీసుకోవాలని, విత్తన ప్యాకెట్, రసీదు పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపర్చుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల నుండి మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తన ప్యాకెట్‌పై తయారీ తేదీ, కాలం ముగిసిన తేదీ చూసుకోవాలని రైతులను కోరారు. ఎక్కడైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నకిలీ విత్తనాలు అమ్మితే అట్టి వారిపై ప్రభుత్వం కఠినచర్యలు చేపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి గోపాల్, ఏఈవో రవి, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 101 జయంతి వేడుకలు



కందుకూరు, మేజర్ న్యూస్ (మే 28): తెలుగువారి ఆరాధ్య దైవం అన్న నందమూరి తారక రామారావు 101వ జయంతిని అభిమానులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. జయంతి పురస్కరించుకుని మంగళవారం కందుకూరు మండల కేంద్రంలో మహనీయుని విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... రాజకీయాలలో కొత్త ఒరవడి తెచ్చి బహుజనులకు రాజ్యాధికారం దిశగా తీసుకువచ్చిన నేత అని, కొత్తగా పార్టీ పెట్టి 9 నెలలోనే అధికారం చేజిక్కించుకొని మొట్ట మొదటిసారిగా తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థ రద్దుచేసి తెలంగాణలోని బహుజన వర్గాలకు విముక్తి కల్పించిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందన్నారు. ఆ రోజుల్లో తినడానికి తిండి లేని సమయంలో రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చి అన్నార్తుల ఆకలి తీర్చిన మహానుభావుడు ఇలా చెప్పుకుంటూ పోతే జనతా వస్త్రాలు, ప్రతి పల్లెలో పాఠశాలకు శాశ్వత భవనాలు, ఆడబిడ్డలకు ఆస్తి హక్కు చట్టం, పేద వాళ్లకు పక్కా ఇల్లు అందించారని పేర్కొన్నారు. ఒక ప్రాంతీయ పార్టీ నేత దేశంలోని అన్ని ప్రాంతీయ పార్టీలను నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసి కమిటీకి చైర్మన్ గా వ్యవహరించి దేవగౌడను ప్రధానమంత్రి చేసిన నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎగ్గిడి సత్తయ్య, ఇంద్రకంటి రవీందర్ గౌడ్, బాల్రాజ్, పెద్ద రామయ్య,, బిక్షపతి గౌడ్, చంటి గౌడ్, జంగయ్య పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్ (మే 28)ః నటసార్వభౌమ, ప్రజా నాయకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని చిత్రపురి కాలనీలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నందమూరి మోహన్‌కృష్ణ, నందమూరి మోహనరూపా, దాము, ప్రసన్నకుమర్, తమ్మారెడ్డి భరద్వాజ విచ్చేసి పాలాభిషేకం చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టి ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఎన్‌టిఆర్ లాంటి మహానుభావులు మళ్లీ పుట్టరని, వారి జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 28 )తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను ఆమనగల్లు పట్టణంలో తెలుగు తమ్ముళ్లు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కొప్పు యాదయ్య, రాష్ట్ర నాయకులు కండె సత్యం, జిల్లా యూత్ నాయకులు కండె భాస్కర్, పట్టణ అధ్యక్షుడు జగన్, బాబా, పాండు, మహేందర్ తదితరుల పాల్గొన్నారు.

# విత్తనాల కొనుగోలులో... అన్న దాతలు జర జాగ్రత్త

**● జిల్లా వ్యవసాయ అధికారిణి మేరీ రేఖ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 28): వానలు కురుస్తుండడంతో రైతులు సాగుకు సన్నద్ధమవుతున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు ఒకటే ఆశ పంట దిగుబడి బాగా ఉండాలనుకుంటారు. దీనికి గాను రైతులు జర జాగ్రత్తలు పాటించాలని జిల్లా వ్యవసాయాధికారిణి మేరీ రేఖ సూచిస్తున్నారు. జాగ్రత్తలు తీసుకోకపోతే,తేరుకోలేని నష్టాన్ని చవి చూడవలసి వస్తుందని వ్యవసాయాధికా రులు హెచ్చరిస్తున్నారు. ఏది మంచిదో,ఏది నకిలీదో అర్థం కాని విధంగా విత్తనాల ప్యాకెట్స్ ఉంటున్నాయని పేర్కొంటున్నారు. విత్తనాల బెడద రైతులకు సవాల్ గా మారింది. కొందరు కేటుగాళ్ల కారణంగా ఆరుగాలం శ్రమించి అరక దున్ని విత్తనాలు వేసిన అన్నదాతలకు అగచాట్లు తప్పడం లేదు.

ప్రభుత్వ గుర్తింపు పొందిన దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనాలని వ్యవసాయాధికారులు చూపిస్తున్నారు. అంతేకాదు అధికారులు,శాస్త్రవేత్తల సలహాలు,సూచనలను ఆచరించినప్పుడే, సాగులో సంపూర్ణ విజయం సాధ్యమవుతుంది. అనుకున్న దానికంటే ఎక్కువ దిగుబడులు సొంతం చేసుకోవచ్చు. వానకాలం సీజన్ ప్రారంభంలోనే రైతులు అప్రమత్తంగా ఉండి, సాగు మొదలు పెట్టాలి. ఏదో ఒక విత్తనాలు కొని,ఇచ్చి పచ్చి దుక్కిలో వేసుకుంటే, అవి మొలకలు రాక,అదును దాటిపోయి ఆ ఏడాది వ్యవసాయమే ప్రశ్నార్థకం కావచ్చు. అందుకే అన్నదాతలు వ్యవసాయ పద్ధతులు పాటించాలని సూచిస్తున్నారు.

**మాయ మాటలు(ఆఫర్లు) నమ్మొద్దు:**

వర్షాలు కురిస్తే చాలు రైతులలో హడావుడి మొదలవుతుంది. రోహిణి కార్తిలో విత్తనాల కోసం రైతులు విత్తన డీలర్ల దుకాణాల వద్దకు పరుగులు పెడతారు. పలు విత్తన కంపెనీలు డీలర్లకు ఆఫర్లు ప్రకటిస్తాయి. వారి మాటలు నమ్మి మోసపోవద్దు. ఫోటోలు చూపించి, ఆఫర్ల ఆశ చూపి వివిధ పట్టణాలకు కంపెనీవారు రైతులను తీసుకుపోవడం, గ్రామాల్లో తిరుగుతూ,విత్తన ప్యాకెట్లు బుక్ చేసుకోవడం చేస్తుంటారు. వాటికి దూరంగా ఉండటం మంచిదని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

**రైతన్నలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

1. గ్రామంలో కానీ, మండలంలో కానీ ప్రభుత్వ అనుమతులు ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలి
2. రైతులు కొనే విత్తనాలకు సంబంధించిన రసీదు(బిల్లు)ను దుకాణుదారు నుంచి తప్పనిసరిగా తీసుకొని, భద్రపరుచుకోవాలి
3. పంట దిగుబడి వచ్చే వరకు, పంట కాలం అయిపోయే వరకు బిల్లు రైతు దగ్గరనే భద్రపరుచుకోవాలి
4. తీసుకున్న బిల్లు మీద విత్తన కంపెనీ పేరు,విత్తన రకం,బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్, ధర ఉండాలి
5. విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ,కాలం ముగిసిన (గడువు)తేదీలు సరిగా ఉన్నాయా లేవో సరిచూసుకోవాలి
6. విత్తన సంచులు చిరిగినా, రంధ్రాలు ఉన్న,తడిసినా కొనుగోలు చేయొద్దు.విత్తన ప్యాకెట్లు నిల్వ ఉంచినప్పుడు తేమశాతం చూసుకోవాలి
7. బిల్లులపై దుకాణం ముద్ర ఉండేలా చూడాలి

**సమాచారం ఇవ్వండి:** గ్రామాలలో తక్కువ ధరకు, ఎక్కువ ధరకు అమ్మే వారి వివరాలు మీకు అందుబాటులో ఉన్న వ్యవసాయ అధికారికి సమాచారం ఇవ్వాలి. పక్క జిల్లా, రాష్ట్రాల నుండి తీసుకొచ్చి, ఎవరైనా నకిలీ విత్తనాలు,లూజ్ విత్తనాలు అమ్మినచో సమాచారం ఇవ్వాలి.తొందరపడి లైసెన్స్ డీలర్ దగ్గర కాకుండా, ఇతరుల దగ్గర విత్తనాలు తీసుకొని ఇబ్బంది పడకూడదని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ అధికారిణి మేరీ రేఖ జిల్లాలోని రైతులకు సూచించారు.

# చెరువు కాల్వను పూడ్చి ప్లాట్లుగా మార్చారు

● దీని వెనుకాల మాజీల హస్తం..!
● కథనంపై కదిలిన కీసర రెవన్యూ, ఇరిగేషన్ అధికార యంత్రాంగం ● మాజీ ప్రజాప్రతినిధులు, రియాల్టర్లు అధికారులను బెదిరించే ప్రయత్నం.. ● వెనక్కి తగ్గని అధికారులు ● పూడ్చిన కాలువను తిరిగి వినియోగంలోకి.
● తిరిగి పూడ్చితే క్రిమినల్ కేసులేనని అధికారుల హెచ్చరిక



సూర్య ఎఫెక్ట్

రాంపల్లి పాత చెరువు కాలువను కబ్జా చేసి ప్లాట్లు చేసిన దానిని జేసీబీతో తొలగిస్తున్న దృశ్యం.

కీసర, మేజర్‌న్యూస్: చెరువులు, కుంటలు, కాలువలు, ప్రభుత్వ భూములు కబ్జాలు చేసి ఏవ్వరైన ప్లాట్లుగా మార్చి విక్రయిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని కీసర మండల తహశీల్దార్ ఆశోక్ కుమార్ హెచ్చరించారు. నాగారం మున్సిపాలిటీ రాంపల్లి పాత చెరువు కాలువ పూడ్చి ప్లాట్లుగా మర్చారు...దాని వెనుక మాజీల హస్తం! అనే కథనం సూర్య పత్రికలో ప్రచూరితమైన దానిపై కీసర మండల రెవన్యూ, ఇరిగేషన్ అధికారులు స్పంధించారు. కీసర మండల తహశీల్దార్ ఆశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఆర్ఐ కిషోర్, ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ వాసు, మున్సిపల్ సిబ్బంది బాలమల్లేష్, అధికారులు రాంపల్లి



కబ్జా చేసిన స్థలంను పరిశీస్తున్న అదికార యంత్రాంగం.

గ్రామంలోని పాత చెరువు కాలువను మంగళవారం పరిశీలించారు. పాత చెరువు సుమారు 120 ఎకరాలలో విస్తరించి ఉందని చెరువుకు రెండు కాల్వలు ఉంటాయని వర్షం నీరు భారీగా చేరినప్పుడు ఈ కాల్వల ద్వారా నీరు ప్రవహిస్తుందని గుర్తించారు. ఒక కాల్వ నుండి రాంపల్లి చర్లపల్లి రోడ్డు లో నీరు ప్రవహిస్తుండగా మరో కాలువ శ్రీ రామలింగేశ్వర కాలనీ, సుచిత్ర కాలనీల గుండా చెరువు కాల్వ నీరు ప్రవహిస్తూ కలువ చుట్టుప్రక్కల రైతులు వ్యవసాయం చేసుకునేందుకు అనువుగా ఉంటుందన్నారు. కాగా శ్రీ రామలింగేశ్వర కాలనీ సర్వే నంబర్ 380 కు, సూచిత్ర కాలనీ సర్వే నంబర్ 342 ,344 ,374 ,375 ,376 ,377 రెండింటికి అనుకుని ఉన్నాయని తెలియజేశారు.

**మాజీ ప్రజాప్రతినిధులు, రియాల్టర్లు అధికారులను బెదిరించే ప్రయత్నం..వెనక్కి తగ్గని అధికారులు**

సూర్య దినపత్రికలో వచ్చిన కథనంపై స్పంధించి పూర్తిస్థాయిలో విచారణకు వచ్చిన రెవన్యూ, ఇరిగేషన్ అధికారులతో రాంపల్లి మాజీ ప్రజాప్రతినిధులు, రియాల్టర్లు వాదనకు దిగారు. విధుల విషయంలో సీరియస్‌గా ఉన్న అధికారులు వారి వాదనకు ఏమాత్రం పట్టించుకోకుండా తగ్గేదేలే అన్నట్లు ముందుకు సాగారు. పాత చెరువు కాలువను పూడ్చిన స్థలంలోకి జేసిబిని తీసుకువచ్చిన అధికారులు కాలువ స్థలంలో ఏర్పాట్లు చేసిన ప్లాట్ల హద్దురాళ్లను తొలగించి యదావిధిగా కాలువను పూడిక తీసి కాలువను అందుబాటులోకి తీసుకువచ్చారు. తిరిగి కలువను పూడ్చితే క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని అక్కడి వారిని హెచ్చరించారు.

# హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళం

**సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు మల్లేష్ పటేల్**

పూడూరు మేజర్ న్యూస్ (మే 28):

పూడూర్ మండల పరిధిలోని మైసమ్మ గడ్డ తండాలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయానికి సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు మల్లేష్ పటేల్ 10000 రూపాయలు కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు అనంతరం... మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్లో టేబుల్ (బల్లలు) అందజేశారు సేవ చేయడం చాలా సంతోషంగా ఉందని నా అదృష్టంగా భావిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీశైలం, సుభాన్, శ్రీనివాస్, సిస్టర్, భీమమ్మ, ఆశ వర్కర్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న దృశ్యం.

# ఘనంగా ఎల్లమ్మ జాతర ఉత్సవాలు

**● భక్తిశ్రద్ధలతో బోనమెత్తిన మహిళలు ● ఆలయాల్లో భక్తుల సందడి**



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మే 28): తాండూరు మండల పరిధిలోని కొత్లాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరకు భక్తులు పోటెత్తారు. మంగళవారం కావడంతో వివిధ రాష్ట్రాల నుండి, తాండూరు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు, మహిళలు బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు బోనాలతో పాల్గొన్నారు. యువకులు డప్పుచప్పుళ్ల మధ్య కేరింతలు కొడుతూ.. నృత్యంతో ఆకట్టుకున్నారు. పలువురు మహిళలు పూనకాలతో పరవశించిపోయారు. భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. జాతరలో చిరు వ్యాపారులు తిను బండారాలు, ఆట బొమ్మలు, మిఠాయి, శీతల పానీయం దుకాణాలను ఏర్పా టు చేసుకున్నా దేవాదాయ శాఖ ఈవో శేఖర్ గౌడ్, గ్రామ పెద్దలు, జాతర ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేశారు.



# ప్రభుత్వ గుర్తింపు పొందిన దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనాలి

**● ఏఈఓ కావ్య**



రైతులకు విత్తనాలపై అవగాహన కల్పిస్తున్న ఏఈఓ కావ్య.

దోమ, మేజర్‌న్యూస్ (మే 28):

ప్రభుత్వ గుర్తింపు పొందిన దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనాలని ఏఈఓ కావ్య తెలిపారు. మంగళవారం బాస్‌పల్లి గ్రామంలో విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు,సూచనలను ఆచరించినప్పుడే, సాగులో సంపూర్ణ విజయం సాధ్యమవుతుంది. అనుకున్న దానికంటే ఎక్కువ దిగుబడులు సొంతం చేసుకోవచ్చు. వానకాలం సీజన్ ప్రారంభంలోనే రైతులు అప్రమత్తంగా ఉండి,సాగు మొదలు పెట్టాలన్నారు. ఏదో ఒక విత్తనాలు కొని, ఇచ్చి పచ్చి దుక్కిలో వేసుకుంటే, అవి మొలకలు రాక, అదును దాటిపోయి ఆ ఏడాది వ్యవసాయమే ప్రశ్నార్థకం కావచ్చు అని తెలిపారు. అందుకే అన్నదాతలు వ్యవసాయ పద్ధతులు పాటించాలని సూచించారు. అదేవిధంగా రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్ మరియు బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని తెలిపారు. పత్తి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు గుర్తింపు లేని తెలియని వ్యక్తుల దగ్గర కొనుగోలు చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఓ కావ్య గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి యాదిలాల్**




ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 28 )ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో కల్వకుర్తి నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్, రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అండేకార్ యాదిలాల్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా యాదిలాల్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించిన అనతి కాలంలోనే తెలుగు ప్రజల ఆదరాభిమానాలను చురగొని ఎన్నో సంస్కరణలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావుకె దక్కుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బక్కని నరసింహులు, సీనియర్ నాయకులు పంచాక్షరి, అర్ధం నరసింహ, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ పంచవటి కాలనీలో పర్యటన



మణికొండ, మేజర్ న్యూస్ (మే 28)ః మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ మంగళవారం పంచవటి కాలనీలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ వ్యాపారస్తులు రోడ్ ను అక్రమించడం వలన ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని, బుల్కాపురం నాలా పూడిక వెంటనె మరమత్తులు ప్రారంభించాలని కొరారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని రోడ్డుపై గుంతలను పూడ్చివేయాలని అన్నారు. మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న కట్టడాలపై చర్యలు తీసుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీపతిరెడ్డి, వై.జి.కె. మూర్తి, రామసుబ్బారెడ్డి, రవీందర్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ యూని పామ్స్ త్వరగా అందించాలి

**యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష**



యాచారం మేజర్ న్యూస్ ( మే 28): ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ త్వరగా అందించాలని యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... యాచారం మండల సమాఖ్య కార్యాలయంలో విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టు కేంద్రాన్ని ఎంపీపీ, ఎంపీడీవో నరేందర్ రెడ్డి పరిశీలించారు. యూనిఫామ్ సైజు విషయములో జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. సకాలంలో అందించేందుకు అధికారులు దృష్టి సారించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం, సీసీలు సంఘం రాజు. గడ్డం అశోక్, దా ర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నీటిఎద్దడి తలెత్తకుండ పకడ్బంది చర్యలు చేపట్టాలి

**– ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా గౌరవాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి**

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 28): ప్రజలకు నీటి ఎద్దడి లేకుండ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని గ్రామ కార్యదర్శికి స్థానిక ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా గౌరవాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. గ్రామపంచాయతి పరిధిలో వినియోగంలో లేని స్కీంబోర్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టి ఇబ్బందులు తలెత్తకుండ చూడాలన్నారు. కడ్తాల్ గ్రామపంచాయతిలోని గుర్లకుంట చెరువులో ఉన్న స్కీంబోర్లను మంగళవారం గ్రామ కార్యదర్శి , స్థానిక నాయకులతో కలిసి శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో చేరువులో నీరు నిండి చెరువులో ఉన్న మోటర్లు చెడిపోతే మరమ్మతులకు వెళ్లడానికి దారిలేక తీవ్ర ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. ఇట్టి సమస్యను దృష్టిలో పెట్టుకొని స్కీంబోర్‌ల వద్దకు వెళ్లడానికి దారి ఏర్పాటు చేయిస్తానని కార్యదర్శికి వివరించారు.గుర్లకుంట



చెరువులో స్కీంబోర్లను పరిశీలించిన సమయంలో శ్రీనివాస్‌రెడ్డి వెంట మాజీ వార్డు సభ్యులు మల్లయ్య,కాంగ్రెస్ నాయకులు బీచ్యనాయక్, బ్రహ్మచారి , మేస్త్రీ తదితరులు ఉన్నారు.

# ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 28) : మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉద్యాన శాఖ అధికారిని ఉషారాణి, ఆయిల్ ఫామ్ జిల్లా ఏరియా మేనేజర్ ప్రమోద్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారిని ఉషారాణి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట ప్రాధాన్యత, అలాగే ప్రభుత్వం ఇచ్చేటువంటి రాయితీలు అనగా మొక్కలపై 90% సబ్సిడీ, డ్రిప్పుపై 80 నుంచి 100% సబ్సిడీ, అదేవిధంగా మెయింటెనెన్స్ ఎకరాకి 4200 రూపాయలు 4 సంవత్సరాల వరకు అందజేయడం జరుగుతుందని వివరించారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలను సద్వినియం చేసుకోవాలని అలాగే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను ఇచ్చేటువంటి ఆయిల్ ఫామ్ పంటను పండించి రైతులు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. పామాయిల్ సాగులో యాజమాన్య పద్ధతులు అలాగే మెలుకువల గురించి అదేవిధంగా మార్కెటింగ్ విధానం గురించి రైతులకు పూర్తి అవగాహన కల్పించారు. ఆయిల్ ఫామ్ పంటలో దిగుబడి ప్రతి ఎకరాకి 10 నుంచి 15 టన్నుల దిగుబడి వస్తుంది. రైతులు తీసిన ప్రతి దిగుబడిని ఆయిల్ ఫామ్ కంపెనీ వారు కొనుగోలు చేస్తారని తెలిపారు. ఈ పంటలో చీడపీడల బెడద తక్కువగా ఉంటుందని అలాగే పెట్టుబడి ఖర్చు కూడా తక్కువగా అవుతుందని వివరించారు. కూలీల అవసరం కూడా తక్కువగా ఉంటుందన్నారు. ఆయిల్ ఫామ్ పంట వేసిన రైతులకు రైతు డైరీలు అందించడం జరిగింది. అదేవిధంగా ఏరియా మేనేజర్ ప్రమోద్ మాట్లాడుతూ మా కంపెనీ ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటుందని, నిరంతరం పంట పర్యవేక్షణ జరుగుతుందన్నారు. దేశంలో సాగుచేస్తున్న ఆయిల్ పంటల ప్రాధాన్యత, ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే దేశ అవసరాలకు సరిపడా ఆయిల్ ఉత్పత్తి చేయాలంటే ఏకైక మార్గం పామ్ ఆయిల్ సాగు అని సూచించారు. రైతులు సాగుచేసిన పంటలను ఆయిల్ ఫామ్ కంపెనీ వారు కొనుగోలు చేస్తారని తెలియజేయడం జరిగినది. ఈ సమావేశానికి వివిధ గ్రామాల నుంచి రైతులు, తలకొండపల్లి ఫీల్డ్ ఆఫీసర్ రుక్మిణి, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనాథ్, అనిత, నిఖిత, శ్రీలత, విజయ్, నిఖిత, ఫీల్డ్ అసిస్టెంట్‌లు నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 28):11 కేవీ వాదియే ముస్తఫా ఫీడర్ లో మరమ్మత్తుల కారణంగా ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:30 వరకు వాది ఏ ముస్తఫా,వాది హదీస్,ముస్తఫా హిల్స్,అహ్మద్ అశ్రఫ్ కాలనీలో విద్యుత్ లైన్ల దగ్గర చెట్ల కొమ్మలను తొలగించడం కారణంగా విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 4:గంటల వరకు 11కేవీ మదర్సా ఫీడర్ లో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా ముస్తఫా పాఠశాల, మదీనా కాలనీ,మున్నేర్ మజీద్,క్యూబా కాలనీ, మదర్సా ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని పహాడీ షరీఫ్ ఏఈ ఎల్ వి సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు.కావున ప్రజలు సహకరించాలని కోరారు.

# చెరువులో గుర్తు తెలియని మహిళా మృతి దేహం



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 28): మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పెద్ద చెరువులో గుర్తుతెలియని మహిళ మృతి దేహం లభ్యం. వివరాలలోకి వెళితే మీర్పేట పెద్ద చెరువులో సుమారు 55 నుండి 60 వయస్సు గల ఆడ మృతి దేహం నీళ్లలో తేలుతుంటే చేపలు పట్టే వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు మీర్పేట పోలీస్ బృందం అక్కడికి చేరుకొని పరిశీలిస్తే ఆ మహిళ చెరువు ఒడ్డున చెప్పులు కళ్ళజోడు నడుము బెల్టు పెట్టి నీటిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా తెలుస్తుందని తెలిపారు. శవాని ఉస్మానియా మార్చరీ లో భద్రపరిచినారు. మీర్పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సీఈఐఆర్ పోర్టల్‌తో సెల్ ఫోన్ రికవరీ



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 28) : తలకొండపల్లి పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోను ట్రేస్ చేసి బాధితునికి అందజేశారు. తలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఎ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం దేవుని పడక్కల్ గ్రామానికి చెందిన అద్ల మహేష్ కొద్దిరోజుల క్రితం సెల్‌ఫోన్ పోగొట్టుకున్నారు. మహేష్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోగొట్టుకున్న ఫోన్‌ను స్వాధీనం చేసుకుని బాధితుని సోమవారం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సెల్ ఫోన్‌ను అందజేయడం జరిగిందని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఈ సంర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు దొంగతనానికి గురైనా, పోగొట్టుకున్నా వెంటనే పోలీస్ స్టేషన్లకు వెళ్లి పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. మండల ప్రజలు అపరిచితుల నుంచి సెకండ్‌హ్యాండ్ ఫోన్లు కొనేటప్పుడు పూర్తి జాగ్రత్తలు పాటించాలని, అనుమానం ఉంటే డయల్ 100కు ఫిర్యాదు చేయాలని కోరారు. దూర ప్రాంతాల్లో ఉన్న ఫోన్లతో పాటు, అతి విలువైన ఫోన్లు ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ జాషువాను ఎస్ఐ శ్రీకాంత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్, కానిస్టేబుల్ జాషువా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు అమీర్‌పేట్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సర్ణోత్సవ వేడుకలు ప్రారంభం : అధ్యక్షులు కె.జె. శివరాజ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని అమీర్‌పేట్ గ్రామంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రారంభించి,సరిగ్గా 50 ఏళ్లు పూర్తి అయిన నేపథ్యంలో అమీర్‌పేట్ గ్రామంలో పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలను మే,29,30వ (బుధవారం-గురువారం) తేదిల్లో అమీర్‌పేట్ గ్రామంలోని పాత పాఠశాల ఆవరణలో కనివిని ఏరుగని రీతిలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పాఠశాల స్వర్ణోత్సవ వేడుకల కమిటీ అధ్యక్షులు కె.జె.శివరాజ్,ప్రధాన కార్యదర్శి డి. వేంకటేశ్వర్‌రెడ్డి,కోశాధికారి ఎం. సుదర్శన్‌రెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు. మే,29వ తేదిన ఉదయం 9.00 గంటలకు శ్రీ త్రిదండి చిన్నజీయ్యర్‌స్వామి కరకమలముచే స్వర్ణోత్సవ వేడుకల జ్యోతిప్రజ్వలన,దయం 9.30 గంటలకు అధ్యక్షత ఉపన్యాసం, ఉదయం 10.00 గంటలకు స్వామిజీ వారిచే ప్రత్యేకంగా సభికులందరికి ఆశీర్వచనం కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమం అనంతరం క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు పూర్వ విద్యార్థులతో ప్రత్యేకంగా యక్షగానం (మాయా సుభద్ర విలాసం) నాటిక ప్రదర్శన కార్యక్రమంనుకూడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మే,30వ తేదినాటి కార్యక్రమ విశిష్ట అతిథి,ప్రముఖ పారిశ్రామికవేత్త,సామాజీక వేత్త సి.బి.ఆర్. ప్రసాద్‌రావు పాల్గొని,తమ అమూల్యమైన సందేశాన్ని ఇవ్వడమేగాక, అమీర్‌పేట్ గ్రామానికి చెందిన విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత విద్యకోసం ఏదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు వస్తున్నారని వారు చెప్పారు. మే,30వ తేది ఉదయం 9.00 గంటలకు పూర్వ ఉపాధ్యాయులకు సభా ప్రాంగణంలో ఘన స్వాగతం కార్యక్రమం,ఉదయం 10.00 గంటలకు అధ్యక్ష,ప్రధాన కార్యదర్శుల స్వాగతోపన్యాసం,ఉదయం 10.50 నిమిషాలకు విశిష్ట అతిథిచేత ప్రత్యేకంగా సావనీర్ ఆవిష్కరణ కార్యక్రమం,ఉదయం 11.00 గంటలకు ఇశిష్ట అతిథి సి.బి.ఆర్.ప్రసాద్‌రావుగారి ప్రత్యేక సందేశం కార్యక్రమం,మధ్యాహ్నం 12.00 గంటలకు పూర్వ ఉపాధ్యాయులకు ఘన సన్మాన కార్యక్రమం,మధ్యాహ్నం 2.00 గంటలకు పూర్వ విద్యార్థుల ఉపన్యాసాలు,సాయంత్రం 4.00 గంటలకు పూర్వ ఉపాధ్యాయుల ప్రత్యే సందేశాలు, రాత్రి 8.00 గంటలకు పూర్వ విద్యార్థులతో "శ్రీకృష్ణ రాయబారం"పౌరాణిక నాటక ప్రదర్శన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.

**అమీర్‌పేట్ పరిసర గ్రామాల విద్యార్థిని,విద్యార్థుల తలరాతను మార్చిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల......** "ఒక్క ఐడియా తమ జీవితాలను మార్చివేసింది" అనే చందంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని అమీర్‌పేట్ గ్రామంలో గత 50ఏళ్ళ క్రితం ప్రారంభించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాటినుంచి నేటివరకు ఏందరేందరో విద్యార్థిని,విద్యార్థుల తలరాతను తీర్చిదిద్దడమేగాక , వారి బంగారు భవిష్యత్తుకు బంగారు బాటవేసిందనేది నగ్నసత్యం. అక్షరాల గత 50ఏళ్ళ క్రితం ఏర్పాటు చేసిన ఈ పాఠశాలలో హైస్కూల్ విద్యను అభ్యసించిన వారంతా ఈ వేదికలో భాగస్వామ్యం కావడానికి ముందుకువస్తున్నారు. అక్షరాల అమీర్‌పేట్ గ్రామంలో సరిగ్గా 50 సంవత్సరాల క్రితం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రారంభించారు. ఇంకేముంది, ఇక్కడి గ్రామస్థుల విద్యార్థిని,విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. అంతకుముందు ఈ గ్రామంలో ఉన్నత పాఠశాల లేనప్పుడు, ఈ గ్రామస్థులతోపాటు పరిసర గ్రామాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత చదువుకోసం ఎంతో దూరం కాలిబాటన నడిచివెళ్ళి ఉన్నత విద్యను అభ్యసించేవారు. కొందరైతే నానా అవస్థలుపడి కాలేజీ విద్యనుకూడ అభ్యసించి,గ్రామానికే ఆదర్శంగా నిలిచారు. ఆనాడు ఈ గ్రామంలో అధ్వాన్నపు మట్టి రోడ్లు, చిత్తడి నేల గుండా నిత్యం రాకపోకలు కొనసాగిస్తూ ఉన్నత విద్యను అభ్యసించేవార ఆనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ఎంతో డిమాండ్ ఉండడమేగాక, ప్రభుత్వ పాఠశాలలో చదివితే విద్యార్థుల తల్లిదండ్రులకుకూడ ఎంతో గొప్ప పేరు వచ్చేది. అమీర్‌పేట్ గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రారంభించడంతో, అమీర్‌పేట్ గ్రామంతోపాటు పరిసర గ్రామాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులుకూడ ఇదే పాఠశాలనుంచి హైస్కూల్ విద్యను పూర్తిచేసిన గొప్ప భాగ్యం లభించింది. ఒకవేళ ఆనాడు ఈ గ్రామంలో హైస్కూల్ లేకపోతే, హైస్కూల్ విద్యను అభ్యసించడానికి ఏన్ని కిలోమీటర్ల దూరంకు వెళ్ళి ఉన్నత విద్యను అభ్యసించారో,ఆనాటి వారిని అడిగితే,వారి నోటినుంచి ఎన్నో చేధు జ్ఞాపకాలు వెల్లడవుతాయి. ఆనాడు తాము పడిన అవస్థలు అన్ని ఇన్ని కావంటూ తమ పాత జ్ఞాపకాలను వివరిస్తారు. . అయినా ఆనాడు పెద్దగా బస్సు సౌకర్యం లేదు,పైగా పాఠశాలకు వెళ్ళేందుకు ఎంతో దూరానికివెళ్ళి చదువుకోవల్సి వచ్చేది. గత 50ఏళ్ళ క్రితం ఇక్కడి గ్రామస్థులతోపాటు పరిసర గ్రామాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, అప్పట్లో గ్రామ సర్పంచ్,గ్రామ పెద్దలుకల్సి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం,విద్యా శాఖ అధికారులనుకల్సి ఎంతో శ్రమించడంవల్లనే, ఈ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అంకురార్పణ జరిగింది. గత 50 ఏళ్ళ క్రితం నాటిన మొక్క నేడు చెట్లుగా,వట వృక్షాలుగా, భారీ వృక్షాలుగా ఏదిగి,ఏందరేందరో జీవితాల్లో సరికొత్త వెలుగు రేఖలు నింపి,విద్యార్థిని,విద్యార్థుల కుటుంబల్లో నిలువ నీడను ఇచ్చేస్తాయికి ఏదిగింది. నాడు తమకు విద్యాను అందించి,తమ బంగారు భవిష్యత్తుకు ఎంతో ఆసరాగా నిలిచిన వారి రుణాన్ని ఏమాత్రం మర్చిపోకూడదనే గొప్ప సంకల్పంతో గత రెండు నెలలనుంచి అమీర్‌పేట్ గ్రామానికి చెందిన చిన్న,పెద్ద తేడా లేకుండా పూర్వ విద్యార్థులందరు ఒకే గొడుకు కిందకువచ్చి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలను కనివిని ఏరుగని రీతిలో నిర్వహించడమేగాక, తమకు విద్యాను బోధించిన గురువులనుకూడ మనసారా గౌరవించుకోవడమేగాక, బాల్య స్నేహితులందరు స్వర్ణోత్సవ వేడుకల్లో కల్సి చిన్ననాటి బాల్య జీవితాన్ని,పాఠశాలలో తాము ఏవిధంగా విద్యను కొనసాగించామో పాత జ్ఞాపకాలను నేమరువేసుకునే గొప్ప భాగ్యంను కల్పించేందుకు ఈ స్వర్ణోత్సవ వేడుకలు ఆలనాటి పాత స్నేహితులను కలిపేందుకు ఎంతో దోహదం చేస్తుంది. వాస్తవానికి విద్యార్థిని,విద్యార్థుల భవిష్యత్తుకు నాంది పలికేది హైస్కూల్ విద్యయేగాక, స్నేహానికి,మంచితనానికి,అప్యాయతకు, దశాబ్దాలుగా స్నేహితులమధ్య చెరగని జ్ఞాపకానికి గుర్తింపు నిస్తోంది ఉన్నత విద్యాభ్యాసం. "స్నేహ బంధము ఎంత మధురము- అది చెరిగిపోదు-తరిగిపోదు జీవితాంతం" అనే పాట అక్షరాల ఇక్కడి పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలు ప్రధాన వేదికగా మారుతుంది. బుధవార,గురవారం రోజుల్లో అమీర్‌పేట్ గ్రామ పరిసరాలు అక్షరాల గొప్ప పండుగ వాతావరణాన్ని తనిపింపజేస్తోంది. ఏందుకంటారా..... అక్షరాల గత 50ఏళ్ళ క్రితం ఏర్పాటు చేసిన ఈ పాఠశాలలో హైస్కూల్ విద్యను అభ్యసించిన వారంతా ఈ వేదికలో భాగస్వామ్యం కావడానికి ముందుకువస్తున్నారు.

**నాటి గరీబు అమీర్‌పేట్-నేడు అసలైన అమీరులపేట్ గ్రామంగా అవతారం......**
గతంలో అమీర్‌పేట్ గ్రామం చాలా మేరకు అంతా పెంకుటిళ్ళతో,ఆస్‌బెస్టాస్ రేకులతో దర్శనమిచ్చేది. ఏవరైనా తెలియని కొత్తవారు ఈ గ్రామానికివచ్చినప్పుడు.... ఊరు పేరుచూస్తే అమీర్‌పేట్.... ఊరికివచ్చి చూస్తే అంతా గరీబ్‌పేట్‌గా దర్శనమిచ్చేది. అది 1997వ సంవత్సరం జూన్ -జూలై మాసం. ఆ సమయంలో కొత్తగా గ్రామానికి వచ్చిన ఊరి అల్లుడికి ఇక్కడి ఊరి వాతావరణం చూసి ఎంతో ఆశ్చర్యానికి గురిఅయ్యారు. అరే.... ఊరిపేరు చూస్తే....అక్షరాల అమీర్‌పేట్.... గ్రామంలోని ఏ గల్లీలోకి వెళ్ళితే చాలా మేరకు పెంకు టిల్లులు,అస్‌బెస్టాస్ రేకుల ఇళ్ళులు దర్శనం ఇవ్వడం,ఇక్కడి గ్రామ ప్రజలు అధికంగా పేదరికంతో అలమటించేవారు. ఇక్కడి గ్రామ రూపురేఖలుచూసి



ఎంతో విస్తుపోయాడు. అయితే అప్పట్లో అతని మనస్సుల్లో గరీబుగానున్న నాటి అమీర్‌పేట్, ఏనాటికైనా అసలు సిసలైన అమీర్‌పేట్ గ్రామంగా మారకపోతుందా! అనే భావన ఆయన మనస్సులో కలిగేది. అతను ప్రతిసారి ఈ గ్రామానికి వచ్చినప్పుడు ఈ ప్రశ్న ఆయనకు ఎంతో గుర్తుకు తెచ్చేది. భగవంతుడి దయవల్ల అమీర్‌పేట్ గ్రామం రియల్ ఏస్టేట్ బూమ్‌వల్ల గత రెండు దశాబ్దాల కాలంనుంచి అసలుసిసలైన అమీర్‌పేట్ గ్రామంగా మారింది. నాటి అమీర్‌పేట్ గ్రామం పేదరికానికి మారుపేరుగా నిలిచేది. అప్పట్లో విద్యార్థుల తల్లిదండ్రులు పేదవారైనప్పటికి, తమ పిల్లల భవిష్యత్తును గుర్తించుకుని, తమలాగే తమ పిల్లలు నిరక్షరాస్యులుగా మారకుండ ఉండేందుకుగాను ముందుచూపుతో,తమ పిల్లల చదువులో తమకు ఏన్ని ఇబ్బందులు కలిగినప్పటికి, వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు నడుంబిగించారు. విద్యార్థుల తల్లిదండ్రుల సహాయ సహకారాలు పుష్కలంగా లభించడంతో నాడు ఎంతో కష్టపడి ఇళ్లల్లోనే విద్యార్థిని,విద్యార్థులు లైట్లు లేకపోయినప్పటికి, రాత్రిపూట కేవలం కిరోసిన్ దీపాలను ఏర్పాటు చేసుకుని టీచర్లు ఇచ్చే హోం వర్క్‌ను పూర్తిచేసి,అవసరంవస్తే,గ్రామంలో ఏర్పాటు చేసిన చిన్నపాటి విద్యుత్ స్తంబాలకు అమర్చిన విద్యుత్ దీపాల కింద తమ ఉన్నత చదువులను పూర్తి చేశారు. అమీర్‌పేట్ గ్రామానికి చెందిన విద్యార్థిని,విద్యార్థులు నేడు "ఇంతింతై వటుడింతై " అనే చందంలా చదువుల్లో ఎంతో ఉన్నత స్థాయికి ఏదిగి, తమ సత్తాను చాటిచెప్పి, నేడు దేశ,విదేశాల్లోసైతం ఉన్నత స్థానాల్లో ఉద్యోగాలు,వ్యాపారాలు చేస్తూ, అమీర్‌పేట్ గ్రామం పేరు,ప్రతిష్టలను నిలబెట్టి తమ సత్తాను చాటిచెప్పారు. ఒకవేళ ఆనాడు ఈ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లేకపోతే, ప్రాథమిక స్థాయి విద్యనుంచి ఉన్నత స్థాయి విద్యకోసం ఎంతో దూరంవెళ్ళి చదువును అభ్యసించవల్సి ఉండేది. అయితే ఆలనాటి గ్రామ పెద్దల,ప్రజాప్రతినిధుల సహయ సహకారాలవల్ల అమీర్‌పేట్ గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయడంవల్ల,ఇక్కడి విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత విద్యకు నోచుకుని,విద్యను రాణించి,నేడు ఎంతో ఉన్నత స్థాయికి ఏదిగి అమీర్‌పేట్ గ్రామానికే మకుటంగా నిలిచారు. అమీర్‌పేట్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రారంభించి,సరిగ్గా 50 ఏళ్లు పూర్తి అవుతున్న నేపథ్యంలో మే,29,30వ తేదిలో రెండు రోజులపాటు సర్ణోత్సవ వేడుకల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమానికి పూర్వ విద్యార్థులందరు ఏ రాష్ట్రంలో ఉన్న,ఏ దేశంలో ఉన్నప్పటికి, కొంత సమయం తీసుకుని, ఆలనాటి బాల్య స్నేహితులను,తమకు విద్యను బోధించిన గురువులను స్మరించుకునేందుకు ఎంతో అవకాశం కల్పిస్తున్న సర్ణోత్సవ కమిటీ ఆహ్వానాన్ని మన్నించి,తప్పకండా ఈ కార్యక్రమంలో భాగంపంచుకుని,కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తారనే గొప్ప ఆశతో స్వర్ణోత్సవ కమిటీ ప్రత్యేకంగా పూర్వ విద్యార్థులకు, పూర్వ గురువులందరికి ప్రత్యేకంగా ఆహ్వానిస్తుంది. కమిటీ ఆహ్వానాన్ని స్వీకరించి తప్పకుండా కార్యక్రమంలో తగిన భాగస్వామ్యులు కావాలని కమిటీ ప్రతినిధులు కోరుతున్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు చేర్పించేందుకు పెద్దగా ఆసక్తి కనబర్చుడంలేదు. అందుకు కారణం ప్రభుత్వ పాఠశాలల్లో వసతి సౌకర్యాలు సరిగ్గా లేకపోవడం, ఇంగ్లీషు మీడియం లేకపోవడంకూడ పెద్ద కారణంగా నిలిచింది. నేడు ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మారాలంటే అందుకు పూర్వ విద్యార్థుల సహకారంతోపాటు రాష్ట్ర ప్రభుత్వంకూడ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించవల్సిన అవసరం ఎంతో ఉంది. తాము సైతం అంటూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఇకనుంచి పూర్వ విద్యార్థులంతా ఏకమై,పాఠశాలను దత్తత తీసుకుని,పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు తగిన ప్రేరణ ఇవ్వడమేగాక, పాఠశాలలో పూర్తి మౌళిక వసతి సౌకర్యాలు కల్పించేందుకు నడుంబిగించవల్సిన అవసరం ఎంతో ఉంది.

# 'ఆకలి రహిత ప్రపంచం' సాధనే లక్ష్యంగా మలబార్ గ్రూప్ కార్యక్రమాలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: మలబార్ గ్రూప్ ప్రారంభించి, కొనసాగిస్తున్న సామాజిక సేవా కార్యక్రమం 'ఆకలి-రహిత ప్రపంచం'. ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ నిరుపేదలకు పుష్టికరమైన భోజనాన్ని అందిస్తున్నారు. ఇకపై ఈ కార్యక్రమం మరింత మంది ప్రజలకు మరియు నగరాలకు విస్తరించబడుతుందనీ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్ మెంట్ గోల్-2 జీరో హంగర్ ప్రోగ్రాంకు మద్దతుగా ప్రారంభించబడిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం కింద ప్రస్తుతం 31,000 ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయబడుతున్నాయనీ, ఇకపై ఈ సంఖ్యను పెంచుతూ 51,000 పుష్టికరమైన ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయబడతాయనీ సంస్థ ప్రతినిధులు తెలిపారు.మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ ఆర్టిస్ట్రీ ఫోర్ సోమాజిగూడ లో, మే 28వ తేదీన జరిగిన ప్రపంచ వరల్డ్ హంగర్ డే కార్యక్రమము లో భాగంగా డాక్టర్ గజరావు భూపాల్, ఐ.పి.ఎస్ , డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, కోఆర్డినేషన్, పోలీస్ హెడ్ క్వార్టర్స్, తెలంగాణా, 2 సిరాజ్ పి.కే.రిటైల్ ఆపరేషన్స్ హెడ్ (రెస్ట్ ఆఫ్ ఇండియా) , ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ లు పాల్గొని సంస్థ సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా చేస్తున్న కార్యక్రమాలు సమాజం లో మరిన్ని సంస్థలు కూడా అమలు చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం లో సంస్థ శ్రేయాభిలాషులు మరియు వినియోగదారులు పాల్గొనగా, మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ జోనల్ హెడ్ శ్రీ శరి తదితరులు పాల్గొన్నారు . ప్రస్తుతం ఈ కార్యక్రమం గల్ఫ్ దేశాల్లోని కొన్ని కేంద్రాలతో పాటు, కేంద్ర పాలిత ప్రాంతాలతో సహా 16 రాష్ట్రాలలో విస్తరించి ఉన్న 37 నగరాల్లో అమలు చేయబడుతోంది. ప్రస్తుత విస్తరణలో భాగంగా, ఈ కార్యక్రమం ఇప్పుడు 16 రాష్ట్రాల్లోని 70 నగరాల్లో చేపట్టబడుతుంది. అంతే కాకుండా, ప్రపంచంలోనే అతి పెద్ద స్థాయి బంగారు గనులకు ప్రసిద్ధి చెందిన ఆఫ్రికన్ దేశం జాంబియాలోని పాఠశాల విద్యార్థులకు సైతం ఈ కార్యక్రమం ద్వారా సేవలు అందించాలని మలబార్ గ్రూప్ యోచిస్తోంది.ఈ సందర్భంగా శ్రీ ఎంపి అహ్మద్ మాట్లాడుతూ "మన చుట్టూ చాలా మంది వ్యక్తులు ఆకలితో అలమటిస్తున్నారు. వారు రోజుకు కనీసం కడుపునిండా ఒకసారి భోజనం చేయడానికి ఏంతో కష్టపడుతున్నారు. మన ప్రపంచం నుండి ఆకలిని తరిమివేయడానికి కృషి చేస్తున్న ప్రభుత్వాలు మరియు ఏజెన్సీలకు మద్దతుగా మేము ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాము' అన్నారు.సాంఘిక సంక్షేమ కార్యక్రమాల్లో అత్యంత గుర్తింపు పొందిన ఎన్.జి.ఓ 'థనల్ దయా రిహాబిలిటేషన్ ట్రస్ట్' సహాయంతో 'హంగర్ ఫ్రీ వరల్డ్ ప్రోగ్రామ్ అమలు చేయబడుతుంది. వివిధ ప్రాంతాల్లో, పరిశుభ్రమైన వాతావరణంలో, ఎంతో నైపుణ్యం కలిగిన చేపల ద్వారా పౌష్టికాహారాన్ని తయారు చేసేందుకు ఆధునిక వంటశాలలు ఏర్పాటు చేయబడ్డాయి. మలబార్ గ్రూప్ మరియు థనల్ వాలంటీర్లు వీధులు మరియు పట్టణ శివారు ప్రాంతాలలో నిరుపేదలను గుర్తించి, ఆహార ప్యాకెట్లను వారి ఇంటి వద్దకే తీసుకుని వచ్చి అందిస్తారు.సమాజంలో ఆకలికి సంబంధించి సామాజిక మరియు ఆర్థిక కారణాలను అంచనా వేయడానికి మా ఎన్.జి.ఓ వాలంటీర్లు లబ్దిదారులను సర్వే చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, మలబార్ గ్రూప్ మరియు థనల్ కలిసి, పేద మరియు అనాథ వృద్ధ మహిళలను గుర్తించి, వారికి ఉచిత ఆహారం, వసతి మరియు ఇతర ఆరోగ్య సంరక్షణను అందించడానికి ఇప్పటికే గ్రాండ్ మా హెరీమ్' ప్రాజెక్టు ప్రారంభించింది. అలాంటి రెండు గ్రాండ్ మా హెరీమ్'లను బెంగళూరు, హైదరాబాద్లో ఏర్పాటు చేశారు. చెన్నై, కోల్కతా, ఢిల్లీ, ముంబై, కేరళలోని కొన్ని ఎంపిక చేసిన నగరాల్లో ఇలాంటి 'హెరీమ్'లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. నిర్లక్ష్యానికి గురైన మరియు అనాథ మహిళలకు గౌరవంగా జీవించడానికి ఈ పెరామ్స్ అవకాశం కల్పిస్తాయి. వీధి బాలల ప్రాథమిక విద్య కోసం గ్రూప్ మైక్రో టెర్నింగ్ ప్రోగ్రామ్ ను కూడా ప్రారంభించింది. ఇవి మాత్రమే కాకుండా, మలబార్ గ్రూప్ ఇతర సాంఘిక సంక్షేమం మరియు వైద్య సంరక్షణ మరియు విద్యార్థినులకువిద్య మరియు పేదల ఇళ్ల నిర్మాణానికి పాక్షికంగా మద్దతు అందించడం వంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో సైతంచురుకుగా పాల్గొంటుంది. మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ తో సహా మలబార్ గ్రూపులోని వివిధ వ్యాపార విభాగాల నుండివచ్చే లాభాలలో ఐదు శాతాన్ని సామాజిక సేవ మరియు సంక్షేమ కార్యకలాపాల కోసం కేటాయిస్తుంది. ఇటువంటి సామాజిక సంక్షేమ కార్యక్రమాల కోసం ఇప్పటికే 246 కోట్ల రూపాయలను మలబార్ గ్రూప్ ఖర్చు చేసిందనీ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

## జూన్ 4న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల

# కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- కలెక్టరేట్ నుంచి వీసీలో పాల్గొన్న కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎస్పీ కోటిరెడ్డి, ఆర్‌ఓలు



వీసీలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్.



కలెక్టరేట్ నుంచి వీసీలో పాల్గొన్న కలెక్టర్ నారాయణ రెడ్డి,ఎస్పీ కోటిరెడ్డి,ఆర్‌ఓలు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మే28)ః జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో వికారాబాద్ కలెక్టరేట్ నుంచి వికారాబాద్ జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి,జిల్లా ఎస్పీ ఎన్.కోటి రెడ్డి,అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.. జూన్ 4న నిర్వహించు పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని, కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు.కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఉండేలా చూసుకోవాలని, గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా కౌంటింగ్ హాల్ లో నిర్దేశిత రౌండ్ల వారీగా కౌంటింగ్ ను కట్టుదిట్టంగా పూర్తి చేయాలని, ప్రతి రౌండ్ ముగిసిన తర్వాత సంబంధిత టేబుల్ ల కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు.జూన్ 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, అనంతరం ఈవీఎం యంత్రాల ఓట్ల లెక్కింపు ప్రారంభించాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ సకాలంలో కౌంటింగ్ ప్రక్రియ ముగిసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, అదే విధంగా కౌంటింగ్ కేంద్రం వద్ద హై స్పీడ్ తో కూడిన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకొని వెళ్లడానికి వీల్లేదని స్పష్టం చేశారు.ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద ఫలితాలు ప్రకటించేందుకు ప్రత్యేకంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లో సదుపాయాలను పరిశీలించి, కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నట్లు ధృవీకరణ పత్రం సమర్పించాలని, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులకు, రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం ఈవీఎం యంత్రాలను గోడౌన్ కు తరలించేందుకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఆర్డీఓ లు వాసు చంద్ర, శ్రీనివాస్ , సంబంధిత ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

- పూణే నుంచి పిల్లలను తీసుకొచ్చి అమ్ముతున్నారు
- 16 మంది చిన్నారులను రక్షించాం
- రాచకొండ సీపీ తరుణ్ జోషి


సమావేశంలో మాట్లాడుతున్న రాచకొండ సీపీ తరుణ్ జోషి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 28)ః చిన్నారులను విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీసులు అరెస్టుచేశారు. ముఠా నుంచి 16 మందిచిన్నారులను కాపాడారు. వీరిలో కొందరు ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలు ఉన్నట్టు గుర్తించారు. ఇటీవల మేడిపల్లిలో చిన్నారి విక్రయంతో ముఠా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఐదు రోజుల క్రితం పీర్జాదిగూడలో రూ. 4.50 లక్షలకు ఆర్‌ఎంపీ డాక్టర్: శోభారాణి శిశువును విక్రయించారు. ఆమెకు సహకరించిన మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేయడంతో ముఠా గుట్టు రట్టయింది. మొత్తం 16 మంది చిన్నారులనుఈ ముఠా విక్రయించినట్టు నిర్ధారించారు. కేసు వివరాలను రాచకొండ సీపీ తరుణ్ జోషి మంగళవారం మీడియాకు వెల్లడించారు... ఈ రాకెట్‌తో సంబంధం ఉన్న ఏజెంట్లు, సబ్ ఏజెంట్లు మొత్తం ఎనిమిది మందిని అరెస్టు చేశాం. ఇటీవల మేడిపల్లిలో శోభారాణి, సలీం, స్వప్నలను అరెస్టు చేశాం. వారిని అరెస్టు చేసిన సమయంలో ఇద్దరు చిన్నారులను రక్షించాం. సంతానం లేని వారికి పిల్లలను విక్రయిస్తున్నట్టు గుర్తించాం. దిల్లీ, పుణె నుంచి చిన్నారులను తీసుకొచ్చి అమ్ముతున్నట్టు దర్యాప్తులో తేలింది. దిల్లీ, పుణెలో ఉన్నవారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందం వెళ్లింది. తల్లిదండ్రుల నుంచి రూ.50వేలకు కొనుగోలు చేసి.. రూ.1.80 లక్షల నుంచి రూ.5.50 లక్షల వరకు చిన్నారులను విక్రయిస్తున్నారుఅని రాచకొండ సీపీ తెలిపారు.

# ఎరువులను కొనుగోలు చేసిన రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలి

## ఏవో అరుణకుమారి



**ఆమనగల్లు, మేజర్ న్యూస్(మే 28):** ఈపాస్ ద్వారానే ఎరువులను విక్రయించాలని రైతులకు తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలని ఆమనగల్ మండల వ్యవసాయ అధికారిని డి. అరుణకుమారి సూచించారు. మండలం, పట్టణంలో ఉన్న డీలర్ల షాపులను వ్యవసాయ అధికారి తనిఖీ చేశారు. ఇందులో భాగంగా స్థానిక వాసవి ఫెర్టిలైజర్స్, నాగార్జున అగ్రోకెమికల్స్, స్వాతి సీడ్స్, శ్రీ సాయి సీడ్స్, అండ్ పెస్టిసైడ్స్ కేంద్రం2షాప్ లను తనిఖీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల ఏవో అరుణకుమారి మాట్లాడుతూ విత్తనాలు ఎరువులు పురుగు మందులు సంబంధించిన ఇన్ వాయిస్ లో బిల్లులు పరిశీలించడం జరిగిందని తెలిపారు. విత్తనాలు ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు విక్రయించరాదని రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని ఈపాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలని డీలర్లను ఆదేశించడం జరిగిందన్నారు.

అదేవిధంగా మండలంలోని. చింతలపల్లి. మంగళపల్లి. విట్టాయి పెల్లి గ్రామాలలో రైతు అవగాహన సదస్సులు నిర్వహించి. విత్తన ఎంపికలో తీసుకోవలసిన జాగ్రత్తలు వేసవి దుక్కుల ప్రాముఖ్యత పచ్చి రొట్ట. విత్తనాల ప్రాముఖ్యత సేంద్రీయ వ్యవసాయం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించినట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో డీలర్లు వెంకటయ్య, నరసింహారెడ్డి, సురేందర్, వెంకటయ్య. రవితదితరులు పాల్గొన్నారు.



## మైసమ్మ సన్నిధిలో మాజీ మంత్రి

# సబితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పూజలు


అమ్మవారి పూజల్లో మాజీ మంత్రి సబితారెడ్డి , మాజీ ఎమ్మెల్యే, నాయకులు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 28): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయాన్ని మంగళవారం రాష్ట్ర మాజీ మంత్రి పటోల్ల సబితాఇంద్రారెడ్డి, చేవెల్ల మాజీ ఎమ్మెల్యే కాలె యాదయ్యలు సందర్శించారు. ఈసందర్భంగా కడ్తాల్ జడ్పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్‌కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్, కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, వైస్ ఎంపిపి, బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి గర్భగుడిలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి సబితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాలె యాదయ్యలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఆనంద్, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ నూతన వైస్ చైర్మన్
## బర్ల మంగ జగదీష్‌కు ఉద్యమకారుల ఫోరం అభినందనలు



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మే 28) : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ నూతన వైస్ చైర్మన్‌గా బర్ల మంగ జగదీష్ నియమితులయ్యారు.ఈ సందర్బంగా మంగళవారం తెలంగాణ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మంగ జగదీష్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి మాట్లాడుతూ అంచెలంచలుగా ఎదుగుతూ మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ,స్థానిక ప్రజలకు అండదండలుగా నిలబడుతూ మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు, కౌన్సిలర్ జెర్కొని బాలరాజ్ ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల, తుర్కయంజాల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి అందెకర్ బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో ఇంటి పన్ను చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలి

## పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి


ఇంటి పన్నులు స్వీకరిస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 28)ః గ్రామ పంచాయతీలోని ప్రతి ఒక్కరూ తమఇంటి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని ఇంటి యజమానుల నుంచి ఇంటి,నీటి పన్నులను తీసుకుని రశీదులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అనుగుణంగా గ్రామంలో మౌలిక వసతులు కల్పించేలా, గ్రామ రెవెన్యూను పెంచుకోవాల్సిన బాధ్యత గ్రామస్థుల మీద ఉందన్నారు. అందరి సహకారంతోనే గ్రామంలోని సమస్యలను పరిష్కరించగలమన్నారు. సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలని గ్రామస్థులకు సూచించారు.